

## శేష వాహనంపై శ్రీలక్ష్మీనరసింహ స్వామి కొలువు

పెండ్లిమర్రి, మే 21, ప్రభాతవార్త:
పెండ్లిమర్రి మండలం చిన్నదాసరిపల్లె సమీపంలో వెలసిన శ్రీలక్ష్మి నరసింహ స్వామి మంగళవారం శేష వాహనంపై కొలువైనారు. భక్తులు వైభవంగా స్వామి వారికి పూజలు నిర్వహించారు.

వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## వాసవిమాత అమ్మవారికి వైభవంగా ఒడిబియ్యం వల్లింపు

భువనగిరి పల్లెలో ధ్వజారోహణంతో

## బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

### నేడు లక్ష్మీ నరసింహ స్వామి జయంతి

రాజంపేట అర్బన్, మే21 ప్రభాతవార్త
రాజంపేట మండలం జాతీయ రహదారి పక్కనే భువనగిరి పల్లె కొండపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం రాత్రి ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. తెల్లవారుజాముననే స్వామి మూలవిరాట్కు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. స్వామికి వెండి కవచధారణ చేశారు. అభిషేకాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ జరిగింది. రాత్రి ధ్వజరోహణ కార్యక్రమం కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పూల హరిప్రసాద్, కావేరి గారి వెంకటరమణ, నామాల రాజశేఖర్, కంబాయి గారి, సుబ్బ నరసింహులు, మన్నేరు లక్ష్మి నరసయ్య, కొమ్మూరు సుబ్బనసయ్య , ఆలయ పురోహితులు, తదితరులు



వేసవి దృష్ట్యా జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నివారణకు

# ప్రణాళిక బద్ధంగా చర్యలు

### కరువు మండలాల్లో ఉపాధి పనుల కల్పన పై ప్రత్యేక దృష్టి-జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్

రాయచోటి, ప్రభాతవార్త
వేసవి దృష్ట్యా జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ యం.అభిషిక్త్ కిషోర్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి వివరించారు.మంగళవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయం నుంచి విద్యుత్ సరఫరా, ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణ నీటి సరఫరా ద్వారా తాగునీటి ఎద్దడి నివారణ, శాంతిభద్రతలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ హాజరయ్యారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుతం జిల్లాలో రాయచోటి, సుండుపల్లె తంబళ్లపల్లె, పెద్దమండెం, బి కొత్తకోట, రామసముద్రం, పీలేరు నియోజకవర్గాలలో 13 మండలాలలో త్రాగునీటి సరఫరా జరుగుతోందని... ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున బోర్ వెల్స్, హ్యాండ్ పంప్స్ రీఛార్జ్ పునరుద్ధరణ పనులను పర్యవేక్షణ చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో ఉపాధి పనులను



విరివిగా చేపట్టాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులకు సూచించారు. ముఖ్యంగా కరువు మండలాలలో ప్రత్యేక దృష్టి సారించి ఇప్పటికే ఆమోదం పొందిన సెల్ఫ్ ఆఫ్ గ్రూప్ పనులను ముమ్మరం చేయాలన్నారు. హౌసింగ్ లో 90 రోజుల పనులు పూర్తయిన వాటికి బిల్లుల చెల్లింపులు వేగవంతం చేయాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా వ్యక్తిగతంగా ఇండ్ల ముందర సోక్ పిట్ ఏర్పాటు చేసుకునేలా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వేసవికాలం దృష్ట్యా విద్యుత్ వినియోగం పెరుగుతుందని డిమాండ్ మేరకు సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ఫలితాలు అనంతరం జిల్లాలో శాంతిభద్రతలు అదుపులో ఉండేలా తగిన పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎలాంటి కఠిన పరిస్థితులనైనా ధీటుగా ఎదుర్కొనేలా

## మాబ్ ఆపరేషన్ డ్రిల్ నిర్వహించిన కడప పోలీసులు

కడప క్రైం, మే 21, ప్రభాతవార్త:
సార్వత్రిక ఎన్నికలు-2024 కౌంటింగ్ నేపథ్యంలో పోలీసు సిబ్బంది సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించడమే ధ్యేయంగా వైఎస్ఆర్జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ ఆధ్వర్యంలో అర్మడ్ రిజర్వు పోలీసు సిబ్బంది మంగళవారం కడప నగరంలోని కృష్ణా సర్కిల్ వద్ద పోలీసు సిబ్బంది మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, హింసాత్మక చర్యలకు పాల్పడినా, ఎవరైనా అల్లర్లు చేస్తున్న సమయాల్లో ఎలా స్పందించాలి, జన సమూహాలను కంట్రోల్ చేయుటకు మొదటగా వార్నింగ్ ఇచ్చుట, అది వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతితో టియర్ గ్యాస్ ప్రయోగించుట, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను





రక్షించుకుంటూ లాఠీ ఛార్జ్, ఆ తరువాత ఫైర్డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ ప్రయోగించడం ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్, అప్పటి పరిస్థితి అదుపులోకి ఫైరింగ్ చేయుట వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు. జిల్లాలో శాంతిభద్రతలకు విగాతం కలిగిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరి మూకలను అణచివేసేందుకు అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చేలా ప్రత్యేక టీంలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రశాంత వాతావరణంలో ప్రజాజీవనం జరిగేలా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నారని గొడవలు, అల్లర్లు సృష్టించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడప డీఎస్పీ ఎండీ షరీఫ్, ఏఆర్డీఎస్పీ మురళీధర్, ఆర్ఐ ఆనంద్, వన్టౌన్ సీఐ భాస్కర్రెడ్డి, టుటౌన్ సీఐ ఇబ్రహీం, రిమ్స్ సీఐ రామచంద్ర, చిన్నచౌకు సీఐ నరసింహారెడ్డి, నగరంలోని ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రెజరీ లో ఉన్న పోస్టల్ బ్యాలెట్లు తరలింపు.



రైల్వే కోడూరు మే 21 ప్రభాతవార్త...
రైల్వే కోడూరు పట్టణంలోని ఉప ఖజానా కార్యాలయంలో భద్రపరిచిన పోస్టల్ బ్యాలెట్ను సంబంధిత ఆర్ ఓ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో పోస్టులు బాలేట్ ను ప్రత్యేక వాహనంలో రాయచోటికి తరలిచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ముఖ్యంగా గత రెండు వారాల క్రితం ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ బాక్సును స్థానిక ఉపకజానా కార్యాలయంలో భద్రపరిచిన విషయం విధితమే ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ప్రత్యేక వాహనంలో పోస్టల్ బ్యాలెట్ బాక్సును భద్రపరిచి రాయచోటి కేంద్రానికి తరలిస్తున్నామని ఆర్ ఓ లీలారాణి మరియు రెవిన్యూ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివరాముడు, ఆర్ఐ రాజశేఖర్, మరియు వీఆర్వోల బృందం పాల్గొన్నారు.

## కళ్యాణం కమనీయం శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

- భక్తుల కోలాహలం నడుమ అంగరంగ వైభవంగా
- శ్రీ దేవి భైదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ
- మహోత్సవం భక్తులను ఆకట్టుకున్న డీజే కోలాటం



## లారీ టైర్లలో చెలరేగిన మంటలు



## ఎన్నికల కౌంటింగ్కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

### - జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ వెల్లడి




కమలాపురం, మే 21, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ జూన్ 4వ తేదీ జరగనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ కమలాపురం నియోజకవర్గ కౌంటింగ్కు సంబంధించి చేపట్టాల్సి న బందోబస్తు ఏర్పాట్లపై స్థానిక పీఎస్లో పోలీసు అధికారులతో సూక్ష్మ స్థాయిలో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కౌంటింగ్ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎక్కడెక్కడ, ఎవరు, ఎలా విధులు నిర్వహించాలో ఆదేశాలిచ్చారు. కౌంటింగ్ నేపథ్యంలో జూన్ నెల 1 నుంచి 6 వరకు ఎలాంటి ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే రాజకీయ నేతల గృహ నిర్బంధాలు, జిల్లా బహిష్కరణ అమలు చేయడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే వారిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో కడప డీఎస్పీ ఎండీ షరీఫ్, నియోజకవర్గ నోడల్ అధికారి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సుధాకర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ రాజు, కమలాపురం సీఐ రామకృష్ణారెడ్డి, సి.కె.దిన్నె సీఐ శంకర్ నాయక్, కడప రూరల్ సీఐ నాగరాజు, చెన్నూరు సీఐ పార్థసారధి, ఎస్సైలు హృషికేశవరెడ్డి, వెంకటరమణ, వెంకటరెడ్డి, హరిప్రసాద్ పాల్గొన్నారు.

## ఎన్నికల కౌంటింగ్పై అవగాహన




## వస్త్ర దుకాణంలోకి దూసుకెళ్లిన లారీ ఘటనపై విచారణ



## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం విజయవంతం

కలికిరి, మే 21, ప్రభాతవార్త:




కలికిరి ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎలాంటి సంఘటనలు జరగకుండా సజావుగా విజయవంతమైంది. ఈ సమావేశంలో ఇటీవల మృతి చెందిన కలికిరి మేజర్ పంచాయతీ రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ప్రగాఢ సంతాపం తెలపాలని ఎంపీపీ సభ్యులకు సూచించడంతో సభ్యులందరూ సమావేశంలో నిలబడి 2 నిమిషాలు మౌనం పాటించి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారిణి జీఆర్ మమతారెడ్డి మాట్లాడుతూ కలికిరి మండలానికి వేరుశనగ విత్తనాలు ప్రభుత్వం సబ్సిడీతో మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సహకార సంస్థ ఛైర్మన్ నల్లారి వివేకానందరెడ్డి, జడ్పీటీసీ పద్మజ, ట్రాన్స్‌కో ఏఈ ముజీబర్ రెహమాన్, ఎంఈవో కరీముల్లా, వాల్మీకిపురం సీడీపీవో భారతి, సూపర్ వైజర్ అరుంధతి, కలికిరి పంచాయతీ ఈవో గురుమోహన్, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ కార్యక్రమం

కలికిరి, మే 21, ప్రభాతవార్త: మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో మేడికుర్తి వైద్యాధికారి డా.చిన్నరెడ్డప్ప ఆదేశాల మేరకు వైద్యసిబ్బంది అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి వ్యాక్సిన్ వేయడం వలన కలిగే ప్రయోజనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ హేమలత, ఎంఎల్‌హెచ్‌పీ సాహిదా, ఆశా కార్యకర్తలు ఖాదర్‌బీ, సుమలత, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నృసింహ జయంతి

ప్రొద్దుటూరు క్రైం, మే 21, ప్రభాతవార్త:

శ్రీ నృసింహ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని ఉప్పరపల్లె ఆశ్రమంలో మంగళవారం శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారికి ప్రత్యేక అభిషేక, పూజాది కార్యక్రమాలు మహా నివేదన, మహా మంగళహారతి నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

### వైభవంగా నిమిషాంబ దేవి

## వార్షికోత్సవం, గ్రామోత్సవం..

కడప వైద్యవిభాగం, మే 21, ప్రభాతవార్త:



శ్రీశ్రీశ్రీ నిమిషాంబదేవి వార్షికోత్సవం గ్రామోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. కడప నగరం బెల్లంమండివీధిలో వెలసిన నిమిషాంబాదేవి వార్షికోత్సవం ఈనెల 18వ తేదీ నుంచి 4 రోజుల పాటు ప్రత్యేక పూజలు, నిమిషాంబాదేవి గ్రామోత్సవం ఊంజల సేవ ఏకాంత సేవా జరిగింది. అలాగే వివిధ రకాల పుష్పాలతో పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవం, రాత్రి ఊంజల్ సేవ నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు జీనిగిరి నరసింహం మాట్లాడుతూ ఆశ్రయించిన వారిని అనుక్షణం కాపాడుతూ కొలిచిన వారికి కొంగు బంగారమై కడప బెల్లంమండివీధిలో శ్రీకాశీ విశ్వనాథ సహిత శ్రీ నిమిషాంబాదేవి వార్షికోత్సవం గత నాలుగు రోజుల నుంచి వైభవంగా నిర్వహించామన్నారు. ఈనెల 18వ తేదీ నుంచి 21 వరకు అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు.

## బీసీ సంక్షేమ సంగం జిల్లా అధ్యక్షులుగా కదిరి ప్రసాద్‌గౌడ్



కడప వైద్యవిభాగం, మే 21, ప్రభాతవార్త:

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా కదిరి ప్రసాద్‌గౌడ్ నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు దుడం రెడ్డిబాబు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం నన్ను గుర్తించి నాకు జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు రెడ్డిబాబు అన్నకు, అలాగే రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. శక్తివంచన లేకుండా బీసీలను చైతన్యపరిచి బీసీ అభివృద్ధికి తోడ్పడతానని అలాగే బీసీలకు ఏ సమస్య వచ్చినా ముందుంటానని తెలిపారు. బీసీ మహిళలకు, విద్యార్థులకు, అలాగే బీసీ కార్పొరేషన్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి కార్యక్రమం



కడప వైద్యవిభాగం, మే 21, ప్రభాతవార్త: భారత మాజీ ప్రధాని స్వర్గీ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మంగళవారం కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన వర్ధంతి కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన సేవలను చెప్పలి పుల్లయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు మధురెడ్డి, గౌస్‌పీర్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, కార్మికుల విభాగం జిల్లా అధ్యక్షుడు అరుణ్‌కుమార్, యాక్సిడెంట్ స్టేట్ కోఆర్డినేటర్ హబీబుల్లా, నాయకులు విక్కీ, యశ్వంత్, సుబ్బమ్మ, కోపూరి శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ ఆర్టీఏ విభాగం జిల్లా అధ్యక్షుడు నరసింహులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనపు కాయలు సద్వినియోగం చేసుకోండి

రామాపురం, మే 21, ప్రభాతవార్త:



ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మండలంలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలోని రైతులకు 40 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనపు కాయలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి నాగమణి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలానికి 6 రకాల 550 క్వింటాళ్లు నారాయణి 790 క్వింటాళ్లు మంజూరయ్యాయన్నారు. 30 కిలోల బస్తా కె-6 రకం పూర్తి ధర రూ.2850 సబ్సిడీ రూ.1140 పోను రైతు వాటా రూ.1710 చెల్లించాలన్నారు. అలాగే నారాయణి రకం సబ్సిడీ పోను రూ.1746 చెల్లించాలన్నారు. రైతులు ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## ఎన్నికల కోడ్ నియమాలు నాయకులు పాటించాలి

### : విజయోత్సవ ర్యాలీకి అనుమతి లేదు:అర్బన్ సీఐ యుగంధర్



బద్వేలు , మే 21 ప్రభాతవార్త : ఎన్నికల ఫలితాల దృష్ట్యా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా

పోలీసులకు, ఇరుపార్టీల నాయకులు సహకారం అందించాలని అర్బన్ సీఐ యుగంధర్ పేర్కొన్నారు. మంగళవారం అర్బన్ పోలీసుస్టేషన్‌లో వైసీపీ, టీడీపీ, బీజేపీ, జనసేన, కాంగ్రెస్, సీపీఐ పార్టీల నాయకులకు ఎన్నికల కోడ్ నియమాలగురించి సీఐ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని, సహకారం అందించినందుకు అభినందినలు తెలిపారు. అయితే ఎన్నికల నియమావలి ప్రకారం ఎన్నికలఫలితాలు వచ్చేంతవరకు ఎలాంటి ర్యాలీలు, సభలు నిర్వహించరాదని అలాగే ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనేఏ పార్టీ నాయకులు విజయోత్సవ ర్యాలీలు చేయరాదన్నారు. అలాగే ఆనందోత్సవాలలో టపాసులు పేల్చరాదని తెలిపారు. నియమావళి ప్రకారం ఫలితాలు వెలువడిన వెంటనే ప్రజలు గుమికూడడం, అల్లర్లు సృష్టించడం లాంటి కార్యక్రమాలకు పాల్పడరాదని హెచ్చరించారు. పార్టీ కార్యాలయల వద్ద కూడా పెద్ద ఎత్తున జనాల సేకరణ చేపట్టిర్యాలీలు చేపట్టడం లాంటివి చేస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫలితాలు వెలువడిన వెంటనే జరిగే పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం కఠిన మైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని దీనికి ప్రతి ఒక్క పార్టీ సహకరించాలని నాయకులు కూడా సమన్వయంతో ముందుకు నడవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇరుపార్టీల నాయకులు సుందరరామిరెడ్డి, వెంగళరెడ్డి, సింగరయ్య,నానబాల వెంకటేశ్వర్లు, దద్దం నాగార్జున, సత్యం, సుబ్బారెడ్డి, రమేష్‌బాబు, మిత్తికాయల రమణ, అగ్రహారం వెంకటసుబ్బయ్యతోపాటు పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్



రామాపురం, మే 21, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఉమ్మడి కడప జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అవమీరుద్దీన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రంథాలయంలోని పలు రికార్డులు పరిశీలించారు. అలాగే వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా శిక్షణ శిబిరాలు పరిశీలించారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. గ్రంథాలయంలో పుస్తకాలు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం



గాలివీడు, మే 21(ప్రభాతవార్త):

శ్రీ దీప బ్లడ్ బ్యాంకు వారి సహకారంతో గాలివీడు అక్షిత సేవా సొసైటీ వారి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఉచిత రక్తదాన శిబిరం విజయవంతమైంది. ముఖ్య అతిథులుగా అక్షిత సేవా సొసైటీ అధ్యక్షుడు సుబ్రమణ్యం, తహీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ వెంకటశివ, వైద్యులు రామచంద్రారెడ్డి, పుల్లారెడ్డి, మండల సెక్రటరీ సాయికిరణ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రక్తదాతలు రక్తదానం చేయగా వారిని అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ అల్లాబకష్, స్థానిక వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్స్, యువకులు పాల్గొన్నారు.

## వనరులను ఉపయోగించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలి



పీలేరు, మే 21 ప్రభాతవార్తః మహానంది వ్యవసాయ కళాశాల విద్యార్థులు పీలేరు మండలం వేపులబైలు గ్రామంలో మంగళవారం గ్రామీణ అవగాహన, పని అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణభాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం కేవీకే కలికిరి కార్యక్రమ విస్తరణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ మాధురి ఎస్ఎమ్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈసందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పీఆర్ఏ సోదరులకుఒక రైతులకు ఒకరి గురించి ఒకరికి తెలియని విషయం నేర్చుకోవడంలో ఉపయోగపడుతుందని , అలాగే తమ గ్రామంలో ఉన్న వనరులను ఉపయోగించుకుని తమ సమస్యలను ఏవిధంగా పరిష్కరించుకోవాలో ఈకార్యక్రమం ద్వారా ఒక అవగాహన కలిగిస్తుందని తెలియజేశారు.

## రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

కమలాపురం, మే 21, ప్రభాతవార్త: కమలాపురం తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి గణేష్‌కుమార్ అన్ని రాజకీయ పార్టీ నాయకకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25వ తేదీ లోపు పోటీలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీలు తమ ఎన్నికల కౌంటింగ్ అభ్యర్థుల వివరాలు ఇవ్వాలని కోరారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దారు సుబ్రమణ్యం, ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు నరేంద్ర పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

రామాపురం, మే 21, ప్రభాతవార్త: వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎస్సై వి.ఎల్.ప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక పీఎస్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. అలాగే వాహనానికి సంబంధించిన అన్ని రకాల పత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాస్‌శర్మ పాల్గొన్నారు.



## దివ్యాంగులను బడిబాట పట్టించేందుకు ప్రత్యేక సర్వే

### - ఇంటింటి సర్వేలో భవిత కేంద్ర ఐఈఆర్‌పీలు

గాలివీడు, మే 21(ప్రభాతవార్త):



దివ్యాంగులను బడిబాట పట్టించే దిశగా చర్యలు తీసుకోవాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర మరియు జిల్లా సంచాలకుల ఆదేశానుసారం ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నట్లు భవిత కేంద్రం ఐఈఆర్‌పీలు ఖలందర్, కృష్ణవేణిలు పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం వారు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 9 వరకు సాగే ఈ సర్వే మండల విద్యాధికారులు నాగరాజు, శ్రీనివాసులు పర్యవేక్షణలో సాగుతుందన్నారు. ఈ సర్వేలో భాగంగా చదువులకు దూరంగా ఉన్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించేందుకు ఇంటింటి సర్వే చేపట్టామన్నారు. ఇప్పటి వరకు పాఠశాలల్లో చేరని వారితో పాటు మధ్యలో విద్యకు దూరమైన వారిని గుర్తించి చదువు వలన కలిగే ప్రయోజనాలు, దివ్యాంగుల సంక్షేమానికి అమలవుతున్న రాయితీలు, సదుపాయాల గురించి తల్లిదండ్రులకు వివరించివారి పిల్లలను భవిత కేంద్రాల్లో చేర్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

## నేడు చిన్నక్కమ్మ పెద్దక్కమ్మ వార్ల తిరుణాల

కేవి.పల్లె, మే 21 ప్రభాతవార్తః

మండలంలోని నూతనకాలువ గ్రామంలో వెలసిన శ్రీచిన్నక్కమ్మ, పెద్దక్కమ్మ వార్ల తిరుణాల అత్యంత వైభవంగా జరుగునని గ్రామ పెద్దలు తెలిపారు.ఈసందర్భంగా బుధవారం ఉదయం అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించబడును, రాత్రి రంగు రంగుల విద్యుత్ దీపాలతో చక్కగా అలంకరించబడిన చాందినీ బండ్లు మేళతాళాలతో బాణ సంచావేడుకలతో అమ్మవార్లను ఆలయ ప్రదక్షణ చేయబడును. ఈసందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికపకు పాత్రులుకాగలరని గ్రామ పెద్దలు తెలిపారు.

## ఉలవల గంగమ్మ జాతరలో ఆకర్షణగా నిలిచిన చాందిని బండ్లు



పీలేరు. మే 21 ప్రభాతవార్తః మండలంలోని తలపుల పంచాయతీలోని శ్రీశ్రీశ్రీ ఉలవల గంగమ్మ జాతరలో చాందిని బండ్లు ప్రత్యేక మార్గంలోని తలపుల సమీపంలో కొలువు దీరిన శ్రీశ్రీశ్రీ ఉలవల గంగమ్మ జాతర చివరి రోజైన మంగళవారం అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వరపడిన భక్తులు అమ్మవారిని కులమతాలకు అతీతంగా పూజా కార్యక్రమాలు నిర్వహంచారు. ఈనెల 19వ తేదీ ఆదివారం నుంచి ప్రారంభమైన జాతర 21 వ తేదీ మంగళవారంతోముగిసింది. జాతర మూడురోజులు ఆలయంలో భక్తులతో పోటెత్తింది. తిరుణాల మొదటి రోజు రాత్రి మదనపల్లెకి చెందిన విబలక్ష్మి నాట్య కళామండలి ఆద్వర్యంలో బాలనాగమ్మ నాటకాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. రెండో రోజు మధ్యాహ్నం శ్రీనివాసులురెడ్డి భాగవతార్ ఆధ్వర్యంలో హరికథా కాలక్షేపం , రాత్రి ఆసాది కథ, కోలాటం చెక్కభజనలు ప్రదర్శనలు చాందినీ బండ్లు ఊరేగింపు వైభవంగా జరిగాయి. ఆలయ పూజారి గణేష్‌రాజు ఆధ్వర్యంలో అమ్మవారి అలంకరణ ప్రత్యేక పూజలు అభిషేక కైంకర్యాలు జరిగాయి. ఈజాతర కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కపకు పాత్రులైయ్యారు. ఆలయానికి వచ్చే భక్తులకు అమ్మవారి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు వితరణ , అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఈకార్యక్రమాల్లో ఆలయ అభివద్ధి కమిటీ ఛైర్మన్ వెంకటరమణనాయుడు, కమిటీ సభ్యులు సాగర్ రెడ్డి, హరినాథనాయుడుమల్లికార్జుననాయుడు, పూజారి గణేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మజ్జిగ వితరణ కేంద్రం ప్రారంభం,

మైదుకూరు మే 21,ప్రభాతవార్త :

మైదుకూరు సబ్ డివిజన్ విద్యుత్ కార్యాలయం వద్ద తిరుపతి ఎపి సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపనీ టెక్నికల్ డైరెక్టర్ సుబ్బరాజు చేతుల మీదుగా మంగ్లవారం ఉచిత మజ్జిగ వితరణ కేంద్రం ప్రారంబించారు.ఈ క్యార్యక్రమంలొ ఉమ్మడి కడప జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరు ఎస్.రమణ,సబ్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీనివాసులరెడ్డి పాల్గోన్నారు.అనంతరం ఎస్ఇ రమణ మాట్లాడుతూ వైయస్సార్ జిల్లా కలెక్టరు పిలుపు మేరకు ప్రజల దాహార్తిని తీర్చుటకు జిల్లాలో 30కి పైన ఉచిత మంచినీటి చలివేంద్రాలు మరియు ఉచిత మజ్జిగ వితరణ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.ఉచిత మజ్జిగ మరియు మంచినీటి వితరణ కేంద్రాల ద్వారా దాదాపు 500మంది ప్రజల దాహార్తిని తీర్చవచ్చని అన్నారు.మండే ఎండల్లో గుక్కెడు నీళ్ల కొండంత ఉపశమనం ఇస్తుందన్నారు.మండే ఎండలను సైతం లెక్కచేయకుండా పొట్టకూటి కోసం బయటకు వచ్చే పేద ప్రజల కోసం ఈ చలివేంద్రాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడంలో చొరవ చూపిన మైదుకూరు సబ్ డివిజన్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీనివాసులరెడ్డి మరియు వారి బృందంనకు కృతజ్ఞతలు తెలియజేశారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయడంలో మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కొరారు. ఈ కార్యక్రమంలొ చాపాడు, మైదుకూరు,కాజీపేట,దువ్వూరు మండలాల విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.



## శేష వాహనంపై శ్రీలక్ష్మీనరసింహ స్వామి కొలువు

పెండ్లిమర్రి, మే 21, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలం చిన్నదాసరిపల్లె సమీపంలో వెలసిన శ్రీలక్ష్మీ నరసింహ స్వామి మంగళవారం శేష వాహనంపై కొలువైనారు. భక్తులు వైభవంగా స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పిన్నిపాటి హరిప్రసాద్ అన్ని కార్యక్రమాలు దగ్గరుండి పర్యవేక్షించారు. భకక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## 11వ వార్డులో వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలి
### - సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



రాయచోటి గ్రామీణ, మే 21, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్రతో కలిసి 11వ వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు నెలలుగా వెలిగల్లు ప్రాజెక్ట్ ద్వారా వచ్చే నీరు సకాలంలో రాక తీవ్రమైన తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలను పట్టించుకునే నాథుడే లేరన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

## ఒంటిమిట్టలో ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

ఒంటిమిట్ట మే 21ప్రబాతవార్త:

ఒంటిమిట్టలో మంగళవారం మాజీ ప్రదాని రాజీవ్‌గాందీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రదా న కార్యదర్శి సోమిశెట్టి మనోహర్‌బాబు ఆద్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఏఐసిసి ఆద్యక్షునిగా, బారత దేశ ప్రదానిగా దేశానికి యేనలేని సేవ చేశారాన్నరు. ఒటు కనిష్ట వయూ పరిమితిని 18 ఎండ్లకు తగ్గించి యువత పక్షపాతి ఆన్నరు. స్దానిక ప్రభుత్వలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించిన మహిళా పక్షపాతి న్నారు.ప ంచాయితీ రాజ్‌సంస్దలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించిన దార్శనికుడు ఆన్నరు.దేశంలో ఎలాక్ట్రనిక్, సమాచార విప్లవానికిఆద్యుడ్నూరు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌నాయకులు పాల్గోన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం ఒనిపెంటలో పసుపు పంట వేలం

మైదుకూరు రూరల్,మే 21,ప్రభాతవార్త:

కృషి విజ్ఞానకేంద్రం,ఒనిపెంటలో తేది 22.05.2024 న పసుపు పంట వేలం వేయబడుతున్నది.పచ్చి పసుపు మరియు తల్లి కొమ్ము రెండు కూడా వేలం వేస్తున్నాము.ఇందులో పాల్గొనే వారు 22.05.2024 న మధ్యాహ్నం 02:30 గంటలకు అందరు రావలసిందిగా కోరుతున్నాము.100 రూపాయలకు టోకన్ తీసుకొని పాల్గొనాలి.పసుపు వేలం లో పాల్గొనేవారు డా.ఎమ్ బాలకృష్ణ,సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి,కెవికె ఓనిపెంట వారిని ఫోనం:9985666503గానీ డా.శ్రీవిద్య రాణి.ఎన్,శాత్రవేత్త,విస్తరణ విభాగం వారిని ఫోనం:9398982828 గానీ సంప్రదించవలసిందిగా తెలిపారు.

## ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి

దువ్వూరు, మే 21, ప్రభాతవార్త:



ఎన్నికల నిబంధనల మేరకు చేయవలసిన ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని ఎంపీడీఓ సుగణ శ్రీ అన్నారు. మంగళవారం స్ధానిక ఎంపీడీఓ కార్యాలయంలోనిసభాభవన్‌లో వివిధ అబివృద్ధి పనులు, గృహనిర్మాణం, సర్మిఫికెట్ల జారీ తదిదర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గృహనిర్మాణంపైదృష్టి పెట్టాలని అందుకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పక్కా గృహాలు నిర్మించుకునే లబ్దిదారులకు అవగాహణ కల్పించాలన్నారు. గతంలో పూర్తికాని ఇళ్లను పూర్తి చేయించాలని తెలిపారు. అలాగే విధ్యార్ధులకు అవసరమైన సర్టిఫికెట్లను త్వరితగదిన అందించాలని తహసీల్దార్ ఉమారాణి తెలిపారు. అనంతరం మండలంలో ఉన్న మంచినీటి సమస్య తదితర అంశాలపై

చర్చించారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఏఈ శాంతి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఎన్నికల కౌంటింగ్‌పై అవగాహన

పులివెందుల, మే 21, ప్రభాతవార్త ః సార్వత్రిక ఎన్నికల ఫలితాల కౌంటింగ్‌పై ఆయా అభ్యర్థుల



ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. పులివెందులలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్వో వెంకటేశులు ఆయా అభ్యర్థుల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్‌కు హాజరయ్యే వారు వారం రోజుల ముందుగా సమాచారం అందించాలని, అలా అందిస్తే వారిని అనుమతించేందుకు పాసులు అందిస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి గరిష్టంగా 14మంది ఏజంట్లను అనుమతిస్తారన్నారు. ఈవీఎంల సీల్ తొలగించి రిజల్ట్ బటన్ నొక్కగానే ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయనే విషయం తెలుస్తుందన్నారు. ఒక్కో రౌండ్‌లో ఆయా అభ్యర్థులకు ఎన్ని ఓట్లు వచ్చాయో వివరాలను కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన బోర్డుపై సిబ్బంది ప్రదర్శిస్తారని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరు శాంతియుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డీటీ జగదీష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమంత వాహనంపై శ్రీ గోవిందరాజస్వామి వైభవం



తిరుపతి, 2024 మే 21: తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన మంగళవారం ఉదయం 7 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు అభయమిచ్చారుభక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. త్రేతాయుగంలో రామభక్తునిగా ప్రసిద్ధిగాంచినవాడు హనుమంతుడు. రాముడు భక్తాగ్రగణ్యుడైన హనుమకు ఆత్మతత్త్వాన్ని బోధించినట్టు ప్రాచీనవ్మాయం నుండి తెలుస్తోంది. బుద్ధి, బలము, యశస్సు, ధైర్యం, నిర్భయత్వం, ఆరోగ్యం, అజాడ్యం, వక్తృత్వం హనుమంతుని స్మరిస్తే లభిస్తాయి. శరణాగతికి ప్రతీకగా స్వామివారు హనుమంత వాహనంపై ఊరేగుతారు. అనంతరం ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్ళతో అభిషేకం చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు వసంతోత్సవం వైభవంగా జరగనుంది. అనంతరం శ్రీవారు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరిస్తారు.రాత్రి 7గంటలకుగజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వను న్నారు.వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆగమ సలహాదారులు శ్రీ సీతారామాచార్యులు, శ్రీ మోహన రంగాచార్యులు, ఆలయ డెప్యూటి ఈవో శ్రీమతి శాంతి సూపరింటెండెంట్ శ్రీ నారాయణ,విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు.

రైల్వే కోడూరు మే 21 ప్రభాతవార్త...

రైల్వేకోడూరు మండలంలోని రాఘవ రాజు పురం దగ్గర మంగళవారం ఉదయం 11:30 గంటల సమయంలో ముస్టేరు దగ్గర ఉన్న హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద హైదరాబాదు కు చెందిన ఫ్యామిలీ తిరుమల యాత్ర ముగించుకుని తిరుగు ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న కారు పెట్రోల్ బంకు బయట ఆపి ఉన్న లారీని డికొట్టడం జరిగినది. ఈ ప్రమాదం లో 5మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో అక్కడే ఉన్న జనసేన నాయకులు ముత్యాల కిషోర్, కుమార్, నాగోళు అమర్నాథ్, వారిని గవర్నమెంటు ఆసుపత్రికి తరలించి అక్కడ ప్రథమ చికిత్స చేయించి అక్కడ నుండి అమర హాస్పిటల్ లో నల్లంశెట్టి మహేష్ జరిగిన ప్రమాదాన్ని వివరించగా వెంటనే స్పందించి క్షతగాత్రులు కు అన్నీ ఏర్పాట్లను సమకూర్చుతానని మాటయిచ్చి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.అలాగే క్షతగాత్రులను వెన్నంటి ఉండి అమర ఆసుపత్రి కి తీసుకెళ్లిన రాఘవరాజ పురం బద్రి, చంద్ర గొప్ప మనసును చాటారు. ప్రస్తుతం అందరి ఆరోగ్యం నిలకడగా ఉందని. ప్రమాదం ఏం లేదని అమర హాస్పిటల్ వైద్యుల బృందం తెలియజేశారు. ప్రమాదం జరిగిన వెంటనే తక్షణం వైద్య సదుపాయం మరియు మెరుగైన వైద్యం కోసం అమర్ హాస్పిటల్ కు పంపిన మరియు రాఘవ రాజు పురం ప్రజలకు గాయపడ్డ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మార్కెట్ యార్డు ఛైర్మన్ ఇంటిపై దాడి కేసులో ఆరుగురు అరెస్టు
### - 14 రోజులు రిమాండ్

రాయచోటి గ్రామీణ, మే 21, ప్రభాతవార్త: రాయచోటి పట్టణంలోని గాలివీడు మెయిన్ రోడ్డు, లక్ష్మీపురంలో నివాసం ఉండే వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు ఇంటిపై దాడి చేసిన వారిని అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు ఉత్తర్వులు మేరకు డీఎస్పీ రామచంద్రారావు ఆధ్వర్యంలో రాయచోటి సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై భక్తవత్సలం దాడిలో పాల్పడిన వారిలో ఆరుగురు ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ముద్దాయిలకు 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

## గ్రామాల్లో దర్శనమిస్తున్న మయూరాలు



తంబళ్లపల్లె, మే 21, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలంలో గత వారం రోజులుగా అటవీ శివారు ప్రాంతాల్లోని గ్రామాల్లో సమీప అటవీ ప్రాంతంలోని మయూరాలు గ్రామాల్లోకి ప్రవేశించి స్థానిక మూగ జీవాల మధ్య కలియతిరుగుతున్నాయి. మంగళవారం మయూరాలు కోసువారిపల్లె పంచాయతీ ఎగవముత్రవారిపల్లెలో గ్రామాల్లోని కోళ్ల మధ్యన సంచరించి పురివిప్పి నాట్యమాడడం స్థానిక ప్రజలను ఆకట్టుకున్నాయి.

## మల్లయ్యకొండ రోడ్డు మరమ్మతులు వేగవంతం

తంబళ్లపల్లె, మే 21, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్యకొండకు స్తానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో రోడ్డు సౌకరనయంతో పాటు ఆలయం పునర్నిర్మాణం పలు అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. గత భారీ వర్షాలకు మల్లయ్య కొండ రోడ్డు ఇరువైపులా మట్టి పెల్లలు విరిగిపడి వాహనదారులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ సమస్యను స్థానిక మల్లయ్యకొండ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి రోడ్డుకు ఇరువైపులా మరమ్మతులు చేయించి రోడ్డును బాగుచేయించారు. దీంతో స్థానిక ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గజ వాహనంపై శ్రీ గోవిందరాజస్వామి అభయం

తిరుపతి, 2024 మే 21:

తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన మంగళవారం రాత్రి 7 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారు గజ వాహనంపై అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.హైందవ సనాతన ధర్మంలో రాజసానికి, రణరంగంలో గానీ, రాజదర్బారులో గానీ, ఉత్సవములలో గానీ గజానిదే అగ్రస్థానం. సాక్షాత్తు సిరుల తల్లి లక్ష్మీదేవికి ఇష్టవాహనం అయిన గజవాహనం స్వామివారికి వాహనంగా విశేష సేవలు అందిస్తోంది.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఎఫ్ ఎ అండ్ సిఏవో శ్రీ బాలాజీ, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, సూపరింటెండెంట్ శ్రీ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ధనంజయ, ఇతర అధికారులు పాల్గొన్నారు.







## శ్రీ పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ



తిరుపతి, 2024 మే 21: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వసంతోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకురార్పణ, సేనాధిపతి ఉత్సవం నిర్వహించారు.శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మే 22 నుండి 24వ తేదీ వరకు వార్షిక వసంతోత్సవాలు జరుగనున్నాయి. భక్తులు ఒక్కొక్కరు రూ.150/- చెల్లించి







వసంతోత్సవంలో పాల్గొనవచ్చు.ఈ ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం చేపడతారు. అలాగే రాత్రి 7 .30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మే 23వ తేదీ ఉదయం 7.45 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. భక్తులుఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ గోవింద రాజన్, అర్చకులు శ్రీ బాబుస్వామి, సూపరింటెండెంట్ శ్రీ మధు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ గణేష్ పాల్గొన్నారు.

